www.aksharadarbar.com
మంగళవారం 08, అక్టోబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :208 | పేజీలు : 05 | వెల : 05

కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

- నాంపల్లి కోర్టులో అక్కినేని నాగార్జున సంచలన స్టేట్‌మెంట్
- సాక్షులు, భార్యా కుమారుడితో సహా హాజరు
- తదుపరి విచారణ ఈనెల 10కి వాయిదా..

2

ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి నర్సిరెడ్డి

టీఎస్ యూటీఎఫ్ నిర్ణయం

5

- వరంగల్ జిల్లాలో నెక్కొండ
- మహబూబాబాద్ జిల్లాలో కేసముద్రం
- జనగామ జిల్లాలో స్టేషన్ ఘన్‌పూర్
- ములుగు జిల్లాలో ములుగు పురపాలిక కోసం ప్రతిపాదనలు
- గ్రామాల్లో గ్రామ సభలు.. ప్రజాభిప్రాయ సేకరణ
- ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిన అధికారులు
- స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే అప్‌గ్రేడ్..

తెలంగాణలో కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. కొన్ని గ్రామ పంచాయతీల అప్‌గ్రేడ్ ప్రక్రియ తుది దశకు చేరింది. ఇప్పటికే ఆయా గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే కొత్త మున్సిపాలిటీలు ఆవిర్భవించనున్నాయి. ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి కొత్తగా 5 మున్సిపాలిటీల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి చేరినట్లు తెలుస్తోంది. వీటిలో హన్మకొండ జిల్లా నుంచి ఆత్మకూరు, వరంగల్ జిల్లా నుంచి నెక్కొండ, మహబూబాబాద్ జిల్లా నుంచి కేసముద్రం, జనగామ జిల్లా నుంచి స్టేషన్ ఘన్‌పూర్, ములుగు జిల్లాలో ములుగు పట్టణం మున్సిపాలిటీగా ఏర్పాటు కానుంది. ప్రస్తుతం గ్రామ పంచాయతీలుగా ఉన్న ఈ గ్రామాలన్నీ స్థానిక సంస్థల ఎన్నికల్లోపు పురపాలికలుగా మారనున్నాయి. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర కసరత్తు చేస్తోంది. ఆయా గ్రామాల ప్రజల కోరిక త్వరలోనే నెరవేరే పరిస్థితులు కనిపిస్తున్నాయి. - అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

02

కొత్త మున్సిపాలిటీలకు కసరత్తు

హనుమకొండ జిల్లాలో ఆత్మకూరు

బతుకమ్మ సంబురం

హన్మకొండ కలెక్టరేట్‌లో ఘనంగా వేడుకలు
ఆటపాటలతో మహిళా ఉద్యోగినుల సందడి
ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, నాగరాజు

05

పీఏసీఎస్‌లో జాదుగాళ్లు

- కాటారంలో అధిక ధరలకు ఎరువుల విక్రయాలు
- పట్టించుకోని అధికారులు
- ప్రశ్నించిన వారిపై బెదిరింపులు

04

మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు

- కసరత్తు ముమ్మరం చేసిన ప్రభుత్వం
- ఉన్నతాధికారులతో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ కీలక చర్చలు
- డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశాలు

05

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

కొత్త మున్సిపాలిటీలకు

కసరత్తు..

- హనుమకొండ జిల్లాలో ఆత్మకూరు
- వరంగల్ జిల్లాలో నెక్కొండ
- మహబూబాబాద్ జిల్లాలో కేసముద్రం
- జనగామ జిల్లాలో స్టేషన్ ఘన్‌పూర్
- ములుగు జిల్లాలో ములుగు పురపాలిక కోసం ప్రతిపాదనలు
- గ్రామాల్లో గ్రామ సభలు.. ప్రజాభిప్రాయ సేకరణ
- ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిన అధికారులు
- స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే అప్‌గ్రేడ్..

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి:

తెలంగాణలో కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. కొన్ని గ్రామ పంచాయతీల అప్‌గ్రేడ్ ప్రక్రియ తుది దశకు చేరింది. ఇప్పటికే ఆయా గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే కొత్త మున్సిపాలిటీలు ఆవిర్భవించనున్నాయి. ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి కొత్తగా 5 మున్సిపాలిటీల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి చేరినట్లు తెలుస్తోంది. వీటిలో హన్మకొండ జిల్లా నుంచి ఆత్మకూరు, వరంగల్ జిల్లా నుంచి నెక్కొండ, మహబూబాబాద్ జిల్లా నుంచి కేసముద్రం, జనగామ జిల్లా నుంచి స్టేషన్ ఘన్‌పూర్, ములుగు జిల్లాలో ములుగు పట్టణం మున్సిపాలిటీగా ఏర్పాటు కానుంది. ప్రస్తుతం గ్రామ పంచాయతీలుగా ఉన్న ఈ గ్రామాలన్నీ స్థానిక సంస్థల ఎన్నికల్లోపు పురపాలికలుగా మారనున్నాయి. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర కసరత్తు చేస్తోంది. ఆయా గ్రామాల ప్రజల కోరిక త్వరలోనే నెరవేరే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

- హన్మకొండ జిల్లాలో..

హన్మకొండ జిల్లాలో ప్రస్తుతం పరకాల నియోజకవర్గంలోని పరకాల మాత్రమే మున్సిపాలిటీగా ఉంది. ఈ నియోజకవర్గం నుంచి కొత్తగా ఆత్మకూరు పురపాలక సంఘంగా అవతరించనుంది. ఆత్మకూరును మున్సిపాలిటీగా మారుస్తామని గతంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హామీ ఇచ్చారు. ఆత్మకూరుతో పాటు తిరుమలగిరి, గూడెప్పాడ్, కామారం గ్రామాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఈలోపు ఎన్నికలు రావడం, బీఆర్ఎస్ ఓడిపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరడంతో ఈ అంశం మరుగునపడింది. తాజాగా కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు కసరత్తు జరుగుతుండటంతో ఆత్మకూరు మున్సిపాలిటీ ప్రతిపాదన మళ్లీ తెరపైకి వచ్చింది. ప్రస్తుత ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మరికొన్ని గ్రామాలతో ఆత్మకూరు మున్సిపాలిటీ కోసం కొత్త ప్రతిపాదనలు చేశారు. ఆత్మకూరు, తిరుమలగిరి, గూడెప్పాడ్, కామారంతోపాటు నీరుకుల్ల, పెంచికల్‌పేట, దుగ్గొండి మండలంలోని తన స్వగ్రామం కేశవపురం తదితర గ్రామాలతో ఆత్మకూరును మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేరినట్లు సమాచారం.

- వరంగల్ జిల్లాలో..

వరంగల్ జిల్లాలో ప్రస్తుతం నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటీలు ఉన్నాయి. కొత్తగా ఈ జిల్లా నుంచి నెక్కొండ మున్సిపాలిటీగా అవతరించనుంది. నెక్కొండ గ్రామ పంచాయతీతోపాటు గుండ్రపల్లి, అమీన్‌పేట, నెక్కొండ తండా, పత్తిపాక, టీకే తండాలను కలిపి పురపాలికగా ఏర్పాటుచేసేందుకు కసరత్తు జరుగుతోంది. ఈక్రమంలోనే ఇటీవల ఆయా గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించి ప్రజలనుంచి అభిప్రాయాలు సేకరించినట్లు తెలిసింది. అదేవిధంగా నర్సంపేట మున్సిపాలిటీ అప్‌గ్రేడ్ ప్రక్రియ కూడా జరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

మహబూబాబాద్ జిల్లాలో..

మానుకోట జిల్లాలో ఇపుడు మహబూబాబాద్, డోర్నకల్, మరిపెడ, తొర్రూరు మున్సిపాలిటీలుండగా, కొత్తగా జిల్లా నుంచి కేసముద్రం మున్సిపాలిటీగా ఏర్పడనుంది. కేసముద్రం టౌన్, కేసముద్రం విలేజ్, అమీనాపురం, ధనసరి గ్రామాలను కలుపుతూ మున్సిపాలిటీగా ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఒకవేళ జనాభా సరిపోకపోతే ఉప్పరపల్లి గ్రామాన్ని విలీనం చేసేలా అధికారులు ప్రణాళికలు చేస్తున్నారు. కేసముద్రం మున్సిపాలిటీగా మారితే జిల్లాలో మున్సిపాలిటీల సంఖ్య 5కు చేరనుంది.

- జనగామ జిల్లాలో..

జనగామ జిల్లాలో ప్రస్తుతం జనగామ ఒక్కటే మున్సిపాలిటీగా ఉంది. కొత్తగా గ్రామ పంచాయతీగా ఉన్న స్టేషన్ ఘన్‌పూర్ ను మున్సిపాలిటీగా మార్చాలని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రభుత్వాన్ని కోరుతున్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌తోపాటు ఛాగల్లు, శివునిపల్లి గ్రామ పంచాతీలను కలిపి మున్సిపాలిటీ ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు చేశారు. ఈమేరకు అధికారులు ఆయా గ్రామాల్లో ప్రజాభిప్రాయాన్ని సేకరించి ప్రభుత్వానికి పంపినట్లు తెలుస్తోంది.

ములుగు జిల్లాలో..

గ్రామ పంచాయతీగా ఉన్న ములుగు జిల్లా కేంద్రం మున్సిపాలిటీగా మారనున్నది. ములుగు, బండారుపల్లి, జీవంతరావుపల్లి గ్రామాలను కలిపి పురపాలికగా అవతరించనున్నది. గత ప్రభుత్వ హయాంలోనే కార్యాచరణ ప్రారంభించింది. రాష్ట్రంలో గ్రామపంచాయతీ కేంద్రంగా ఉన్న ఏకైక ములుగు జిలా కేంద్రాన్ని మున్సిపాలిటీగా మార్చేందుకు ఆయా పంచాయతీల పాలకవర్గాలు తీర్మానాలను చేయించి ప్రతిపాదనలు పంపాయి. దీంతో అప్పటి ప్రభుత్వం శాసన సభలో పురపాలక చట్టం 2019కు సవరణ చేయడానికి ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేసింది. కాగా.. కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఈ బిల్లును అప్పటి గవర్నర్ తమిళిసై పెండింగ్‌లో పెట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ములుగు నుంచి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న సీతక్క ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ములుగును మున్సిపాలిటీగా ఏర్పాటు చేసేందుకు కృషి చేయగా రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో గవర్నర్ ఆమోద ముద్ర లభించింది.

కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

- నాంపల్లి కోర్టులో అక్కినేని నాగార్జున సంచలన స్టేట్ మెంట్
- సాక్షులు, భార్యా కుమారుడితో సహా హాజరు
- తదుపరి విచారణ ఈనెల 10కి వాయిదా..

అక్షరదర్బార్, హైదరాబాద్ : చైతన్య – సమంత విడాకులపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు సినీ, రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. దీంతో నాగార్జున ఆమెపై క్రిమినల్ కేసుతో పాటు, పరువు నష్టం దావా వేశారు. ఈ కేసు విచారణలో భాగంగా నేడు నాంపల్లి కోర్టుకు నాగార్జున, అమల, నాగచైతన్యతోపాటు సాక్షులు సుప్రియ, వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈమేరకు కోర్టు నాగార్జున స్టేట్‌మెంట్ రికార్డు చేసినట్టు సమాచారం. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.." సినిమా రంగం ద్వారా మా కుటుంబానికి మంచి పేరు ప్రతిష్ఠలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా మా కుటుంబం పట్ల ప్రజల ఆధారాభిమానాలు ఉన్నాయి. జాతీయస్థాయిలో అనేక అవార్డులు వచ్చాయి. సినిమా రంగంతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు సైతం చేస్తున్నామని అన్నారు.

క్రిమినల్ చర్యలు తీసుకోవాలి..

మంత్రి కొండా సురేఖ మాటలు అన్ని కూడా అసత్య ఆరోపణలు. రాజకీయ దురుద్దేశ్యంతోనే మంత్రి ఇలాంటి వాఖ్యలు చేశారు. మంత్రి మాట్లాడిన మాటలు అన్ని టెలివిజన్ ఛానెల్స్ లో ప్రసారం చేశాయి. అన్ని పేపర్స్ ప్రచురితం చేశాయి. దీంతో ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్న మా కుటుంబం తీవ్ర మనోవేదనకు గురైంది. మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి.." అని కోర్టుకు నివేదించాడు. ఈ నేపథ్యంలో నాగార్జున స్టేట్‌మెంట్‌ను నాంపల్లి కోర్టు రికార్డ్ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 10కి వాయిదా వేసింది. కాగా నాగార్జున రాక నేపథ్యంలో నాంపల్లి ప్రత్యేక కోర్టు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

కమిషనరేట్ లో బతుకమ్మ సందడి

అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. బతుకమ్మ నవరాత్రులను పురస్కరించుకొని మహిళా పోలీస్ సిబ్బంది, అధికారుల కుటుంబ సభ్యులు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కుటుంబ సమేతంగా కలిసి వచ్చి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెన్ను ఎల్లయ్య, జెరినా

తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం..

- పత్రికల్లో వచ్చే కథనాలు అవాస్తవం..

అక్షర దర్బార్, కేసముద్రం: దానమిచ్చిన భూమిపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించబోమని అవాస్తవాలను ప్రచారం చెయ్యొద్దని బాధితులు వెన్ను ఎల్లయ్య, జెరినా అన్నారు. ఈమేరకు మంగళవారం విలేజ్ గ్రామంలో వారు విలేకరులతో మాట్లాడారు. గ్రామ పంచాయతీకి చెందిన ఈరసాని రామ్మోహన్ రెడ్డి 40ఏళ్ల కింద 15 ఫీట్ల ఖాళీ స్థలాన్ని తమకు దానంగా ఇచ్చారని, రిజిస్ట్రేషన్ కూడా చేయించారని తెలిపారు. అప్పటి పాలకవర్గం తమకు ఇంటి నెంబర్, నల్లా, కరెంటు కనెక్షన్ ఇచ్చారని తెలిపారు. కానీ గ్రామానికి కొంతమంది వ్యక్తులు కావాలనే తమకు దానం ఇచ్చిన స్థలంపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో జవ్వాజి ధనమ్మ,వేల్పుల లక్ష్మీ,సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి వీరభద్రయ్య

ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు

ప్రత్యేక అధికారి వీరభద్రయ్య

అక్షర దర్బార్,మహాదేవపూర్: సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు మహాదేవపూర్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి డీఎల్పీఓ వీరభద్రయ్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా సిబ్బందికి తెలిపితే వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తామని అన్నారు. అనంతరం మహిళా సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కల్పన, మాజీ ఎంపీపీ రాణి బాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు చేయాలి

అధికారులతో సమీక్ష సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యే.

అక్షర దర్బార్, పరకాల. ప్రశాంత వాతావరణంలో సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలు నిర్వహించుకోవాలని, అందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య అన్నారు. మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల నియోజకవర్గంలోని అన్ని మండలాల, మండల సమన్వయ కమిటీ సభ్యులతో ఎంఎల్ఏ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో అత్యంత వైభవంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ, దసరా పండుగకు గ్రామాల్లో ప్రస్తుతం ప్రజా ప్రతినిధులు లేనందున మీరే పూర్తి బాధ్యతలు తీసుకొని అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగలను కుటుంబ సభ్యులతో కలిసి ప్రజలు సుఖసంతోషాలతో జరుపుకోవలన్నారు. కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, మున్సిపల్ చైర్పర్సన్ సోద అనిత రామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, పాల్గొన్న ఎంపీ

ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ గౌరవ అధ్యక్షుడిగా సోద

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపల్ చైర్మన్ సోద రామకృష్ణను పరకాల డిపో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ కమిటి గౌరవ అధ్యక్షులుగా నియమించినట్లు రీజినల్ సెక్రెటరీ నాగయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక విద్యావేత్త రాజకీయ నాయకుడైన సోద రామకృష్ణను నియమించడం పట్ల కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారని అన్నారు. వీరితో పాటు టీజీఎస్ ఆర్టీసీ పరకాల ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ సెక్రటరీ ప్రసాద్, లౌడియా గోవర్ధన్ అభినందించారు. కార్యక్రమంలో చీఫ్ అడ్వైజర్ పి. సూరయ్య, ఎడిసి

శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

మాణిక్యం ఏసు దాసు, బి మోహన్ పాల్గొని గౌరవ అధ్యక్షులను అభినందించడం జరిగింది.

ఎర్ర చెరువును సందర్శించిన అధికారులు

అక్షర దర్బార్,మహాదేవపూర్ :సద్దుల బతుకమ్మ ఏర్పాట్ల కోసం మంగళవారం అధికారులు స్థానిక ఎర్ర చెరువును సందర్శించారు. ప్రతి సంవత్సరం సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ఎర్ర చెరువు వద్ద నిర్వహిస్తుండగా ఆ చెరువు వద్ద రిజర్వాయర్ పనులు కొనసాగుతున్నాయి. కాగా గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి డీఎల్పీఓ వీరభద్రయ్య, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎస్ఐ పవన్ కుమార్ పనులను పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలు చేశారు.

కండక్టర్ సాంబయ్య నిజాయితీ..

బస్సులో బ్యాగు మర్చిపోయిన మహిళ

అక్షర దర్బార్, పరకాల : పరకాల డిపో ఆర్టీసీ కండక్టర్ గా పనిచేస్తున్న కోడపాక సాంబయ్య తన నిజాయితీని నిరూపించుకున్నాడు. పరకాల డిపో బస్సులో నాగారం గ్రామానికి చెందిన బిల్లా రాజేశ్వరి బ్యాగును మర్చిపోయింది. గుర్తించిన కండక్టర్ పరకాల డిపో మేనేజర్ కు సమాచారం ఇచ్చి బాధితులకు బ్యాగును అప్పజెప్పి నిజాయితీని చాటుకున్నారు. బ్యాగులో రూ.30 వేల నగదు, మూడు తులాల బంగారం, 20 తులాల వెండితో పాటు మొబైల్ ఫోన్ ఉందని, నిజాయితీగా వ్యవహరించిన కండక్టర్ సాంబయ్యను డిపో మేనేజర్ అభినందించారు.

బ్యాగును అందజేస్తున్న కండక్టర్ సాంబయ్య

ఉత్తమ దుర్గామాత మండపంగా వల్లబ్ నగర్

అక్షర దర్బార్, నర్సంపేట : ఉత్తమ దుర్గామాత మండపంగా నర్సంపేట పట్టణంలోని మల్లంపల్లి రోడ్డులోని వల్లబ్ నగర్ దుర్గామాత మండపం ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. పట్టణానికి చెందిన నాళ్లం విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి ఈసందర్భంగా ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా దుర్గామాత ప్రతిష్ట ఉత్తమ మండపాల అవార్డుల ఎంపిక కమిటీ చేపట్టిన ఎంపికల్లో వల్లబ్ నగర్ మండపం ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్ పెండెం రామానంద్, నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్, సీఐ రమణ మూర్తి, ఎస్సైలు రవికుమార్, అరుణ్, దిలీప్, న్యూ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, భూపాలపల్లి: బుద్ధారం గ్రామంలోని రామాలయంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారికి మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదం కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

కాటారం పీఏసీఎస్‌లో

జాదుగాళ్లు..!

- అధిక ధరలకు ఎరువుల విక్రయాలు
- పట్టించుకోని ఉన్నతాధికారులు
- ప్రశ్నించిన వారిపై బెదిరింపులు
- చర్యలు తీసుకోవాలని రైతుల వేడుకోలు

అక్షర దర్బార్, కాటారం : కాటారం ప్రాథమిక సహకార సంఘంలో కొందరు జాదుగాళ్లు జాదు చేస్తున్నారు.రైతులకు అండగా ఉండాల్సిన కార్యాలయాన్ని తమకు అనుకూలంగా మలుచుకుని రైతులను ముంచుతున్న తీరు ప్రస్తుతం చర్చనీయాంశకంగా మారింది. ప్రైవేట్ డీలర్ల మాదిరి గా అధిక ధరలకు ఎరువులను అమ్ముతూ దందాకు పాల్పడుతుండగా రైతులు లబోదిబోమంటున్నారు. రైతులకు పరపతి కల్పిస్తూ అండగా ఉండాల్సిన ఓ ఉద్యోగి అధిక ధరల దందాకు తెరలేపుతుండగా మౌనం వహస్తున్న పాలకవర్గం తీరుపై సైతం పలు అనుమానాలు వ్యక్త మవుతున్నాయి.దీంతో ఇక్కడ అందరికి షేర్స్ అనే వాదనలు సైతం లేకపోలేదు.ఇంతలా వ్యవస్థను శాసిస్తున్న సదరు ఉద్యోగి తీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టించుకోవాల్సిన ఉన్నతాధికారులు మిన్నకుండిపోతున్న తీరు చర్చనీయాంశంగా మారింది.

కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తున్న రామిళ్ల రాజబాపు

కాటారం పీఏసీఎస్ కార్యాలయం

అధిక ధరలకు ఎరువులు విక్రయాలు

కాటారం పీఏసీఎస్లో యూరియా,20–20,డీఏపీ,అమ్మోనియా ఎంవోపీ వంటి ఎరువులను ప్రైవేట్ డీలర్ల కంటే తక్కువగా రైతులకు విక్రయించాల్సి ఉంటుంది.అయితే ఓ అధికారి బస్తాకు రూ.20 నుండి అవసరమైతే రూ.50 పెంచేసి సొమ్ముచేసుకుంటున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి.కాగా ఎరువుల విక్రయాలకు సంబంధించి రశీదులు ఇవ్వాల్సి ఉంటుండగా అవేమి ఇక్కడ ఉండని తెల్ల కాగితంపై తమకిష్టమొచ్చిన లెక్కలు వేసి ఇస్తుండడం గమనార్హం. ఈ నేపథ్యంలో కాటారం మండలకేంద్రానికి చెందిన రామిళ్ల రాజబాపు ప్రజావాణిలో ఎరువుల అధిక ధరలకు విక్రయాలపై కలెక్టర్ రాహుల్ శర్మకు ఫిర్యాదు చేశాడు. అయితే అక్కడే ఉన్న సంబంధిత జిల్లా అధికారి కాటారం పీఏసీఎస్ ఉద్యోగి కి చేరవేశాడు. దీంతో కోపోద్రిక్తుడైన సదరు ఉద్యోగి ఫిర్యాదు దారు రాజబాపుకి వాట్సాప్ కాల్ చేసి ఎవ్వరికీ చెప్పుకుంటావో చెప్పుకో నాకేం కాదని వార్నింగ్ ఇచ్చిన ట్లు సమాచారం. అదంతా కలెక్టర్ ముందే వినిపించినట్లు తెలుస్తోంది. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ వెంటనే విచారణ చేపట్టాలని డీసీవోకు ఆదేశాలు జారీ చేశాడు.

డీఎస్సీలో అనూష ప్రతిభ

అక్షర దర్బార్ సంగెం : మండలంలోని నల్లబెల్లి గ్రామ పరిధిలోని జగ్గునాయక్ తండాకు చెందిన గుగులోత్ అనూష స్కూల్ ఆసిస్టెంట్ (సోషల్ స్టడీ) 54ర్యాంక్ దక్కిచుకుంది. అనూష తల్లిదండ్రులు వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్నారు. కష్టపడి కూతురిని చదివించారు. వారి కష్టానికి ప్రతిఫలంగా నేడు ఉద్యోగం సాధించి తల్లిదండ్రుల పేరు నిలబెట్టింది. ఈ సందర్భంగా తండావాసులు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి భూక్యా వెంకన్నతల్లిదండ్రులకు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

పండుగను సంతోషంగా జరుపుకోవాలి

మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్దుల బతుకమ్మ, దసరా పండుగలను సంతోషం గా నిర్వహించుకోవాలని పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ అన్నారు. సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం ఖాళీ స్థలంలో నిర్వహించనున్నట్ల ఆమె వివరించారు.

వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ మహేందర్ జీ

రేగొండలో వాహనాల తనిఖీ

అక్షర దర్బార్,రేగొండ: రేగొండ మండల కేంద్రంలో మంగళవారం రేగొండ–2 ఎస్ఐ ఈశ్వరయ్య వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ వాహన పత్రాలు వారి వెంట ఉంచుకోవాలని తెలిపారు. ఏఎస్ఐ రవీందర్ రెడ్డి, శ్రీధర్, కిరణ్ సింగ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తనిఖీలు చేస్తున్న పోలీసులు

బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర

రెండో తిరుపతిగా తీర్చిదిద్దుతా

బుగులోని జాతరను అభివృద్ధి చేస్తా
బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన
ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, రేగొండ : మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారు శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతరను రెండో తిరుపతిగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం ఆయన రూ. 541. 75 లక్షలతో జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం పలు గ్రామాల నుండి బీటి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నవంబర్ 14 నుండి బుగులోని వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని, జాతరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కొత్తపల్లిగోరి మండలం జగ్గయ్యపేట, రేగొండ మండలం తిరుమలగిరి, పాండవులగుట్ట, నారాయణపూర్ ఎస్సీ కాలనీల్లో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, జిల్లా వ్యవసాయ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య,కాంగ్రెస్ నాయకులు మేకల బిక్షపతి, గంగుల రమణారెడ్డి, పున్నం రవి,జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ రోంటాల వెంకటస్వామి, తిరుమలగిరి కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు నిమ్మల విజేందర్, పల్నాటి శీను, కుక్కల విష్ణు, ఆకుతోట తిరుపతి పాల్గొన్నారు.

మహిళాశక్తి కాంటీన్లతో ఆర్థికాభివృద్ధి

ఐడీఓసీ కార్యాలయంలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తోందని అన్నారు. పోషకాలు కలిగిన ఆహార పదార్థాలతో పాటు నాణ్యతకు మారుపేరుగా మహిళా శక్తి క్యాంటీన్లు నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్డీఓ అవినాష్ పాల్గొన్నారు.

బతుకమ్మ రోడ్డుకు రిపేర్

అక్షర దర్బార్, వరంగల్: వరంగల్ 14వ డివిజన్ ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, కాంగ్రెస్ పార్టీ 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ బతుకమ్మ రోడ్డుకు జేసీబీ ద్వారా మరమ్మతులు చేయించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్, నాయకులు కొత్తపెల్లి యాదగిరి, పల్లెపాటి రమేష్, యూత్ అధ్యక్షుడు కస్తూరి భరత్ పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

- జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహిందర్ జి
- బతుకమ్మలతో మహిళా ఉద్యోగుల పాట, ఆట

అక్షరదర్బార్, ములుగు: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ మహిందర్ జీ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో కలెక్టర్ నేతృత్వం, టీఎన్జీవోస్ ఆద్వర్యంలో బతుకమ్మ పండుగను నిర్వహించారు. ఉత్సవంలో మహిళా ఉద్యోగులు భారీగా పాల్గొని ఆడిపాడారు. కార్యక్రమంలో ఇంచార్జి అదనపు కలెక్టర్ సంపత్ రావ్, జిల్లా కల్లెక్టరేట్ ఎఓ. రాజుకుమార్, ములుగు తాసిల్దారు విజయ్ భాస్కర్, డిడబ్ల్యుఓ శిరీష , టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, అసోసియేషన్ అద్యక్షులు రాజేశ్వర్ రావు, కోశాధికారి లాల్ నాయక్, జిల్లా మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం
08.10.2024

- భద్రకాళీ ఆలయంలో వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు
- పోటెత్తుతున్న భక్తులు

భవానీమాతగా..

అక్షరదర్బార్, వరంగల్ :

వరంగల్‌లోని చారిత్ర భద్రకాళీ ఆలయంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. రోజుకో రూపంలో నవ దుర్గా అవతారాల్లో దర్శనమిచ్చే అమ్మవారి దర్శనం కోసం భక్తులు పోటెత్తుతున్నారు. ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు మంగళవారం భవానీమాత అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అక్టోబర్ 3వ తేదీన ప్రారంభమైన ఉత్సవాలు ఈనెల 13వ తేదీన ముగియనున్నాయి. మొదటి రోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు 2వ అన్నపూర్ణాలంకరణ, 3వ రోజు గాయత్రి అలంకారం, 4వ రోజు శ్రీమహాలక్ష్మి అలంకారం, 5వ రోజు రాజరాజేశ్వరి లలితాదేవి అలంకారంలో భక్తులకు దర్శమిచ్చారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిగా

మరోసారి నర్సిరెడ్డి

- టీఎస్ యూటీఎఫ్ నిర్ణయం

అక్షరదర్బార్, హైదరాబాద్: వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి 2025 మార్చిలో జరగనున్న ఎన్నికల్లో ప్రస్తుత శాసనమండలి సభ్యుడు అలుగుబెల్లి నర్సిరెడ్డినే మరోమారు నిలపాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించింది. సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం మంగళవారం జంగయ్య అధ్యక్షతన వర్చువల్ గా జరిగింది. నర్సిరెడ్డి గత ఐదున్నర సంవత్సరాలుగా శాసన మండలి సభ్యునిగా విద్యారంగం అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రశంసనీయమైన కృషి చేశారు. వివిధ యాజమాన్యాల ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలతో పాటు వివిధ వర్గాల ప్రజాసమస్యలను కౌన్సిల్ లో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేశారు. ఆయన సేవలకు గుర్తింపుగా మరొక మారు శాసన మండలి అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులు రాములు, దుర్గాభవాని, కోశాధికారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు, 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు

- కసరత్తు ముమ్మరం చేసిన ప్రభుత్వం
- ఉన్నతాధికారులతో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ కీలక చర్చలు
- డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశాలు

అక్షరదర్బార్, హైదరాబాద్: మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశలో తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు ఇప్పించి వారి ద్వారా బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ వస్తున్న నేపథ్యంలో... మహిళా సంఘాలకు ఉపాధి కల్పిస్తూ వారి ద్వారా కొనుగోలు చేసిన బస్సులను హైర్ చేసుకోవాలని ఆర్టీసీ నిర్ణయించింది. మంగళవారం సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క ఆధ్వర్యంలో రవాణాశాఖ, పీఆర్ ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. బస్సుల కేటాయింపు విధివిధానాలపై చర్చలు జరిపారు.

తొలుత ఆ రెండు జిల్లాల్లో ..

మొదటి విడతలో ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లో మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని నిర్ణయించారు. సీఎం సొంత జిల్లా మహబూబ్ నగర్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత జిల్లా కరీంనగర్ ను ఎంపిక చేశారు. మొదటి విడతలో 100 నుంచి 150 బస్సులను మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ఆర్టీసీ బస్సుల కొనుగోలుకు అయ్యే ఖర్చు, వచ్చే ఆదాయం, నిర్వహణ తదితర అంశాలన్నింటితో కూడిన సమగ్ర నివేదికను సిద్ధంచేసి ప్రభుత్వానికి సమర్పించిన తర్వాత ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది.

బతుకమ్మ సంబురం

- హన్మకొండ కలెక్టరేట్ లో ఘనంగా వేడుకలు
- ఆటపాటలతో మహిళా ఉద్యోగినుల సందడి
- ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు

అక్షరదర్బార్, హన్మకొండ: హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. కలెక్టరేట్ ప్రాంగణంలోని వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన మహిళా ఉద్యోగినులు పెద్దఎత్తున బతుకమ్మ వేడుకల్లో పాల్గొని బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. కలెక్టర్ ప్రావీణ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... దేవీ నవరాత్రుల్లో మహిళల్ని శక్తి రూపంగా పూజించే గొప్ప సంస్కృతి మనదన్నారు. పువ్వులను దేవతలుగా పూజించే గొప్ప పండుగ ప్రపంచంలో ఎక్కడా లేదని పేర్కొన్నారు. అలాంటి గొప్ప వేడుకల్లో మహిళా ఉద్యోగినులతో కలిసి పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. జిల్లాలోని ప్రజలందరికీ ఉద్యోగులందరికీ సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

జీడబ్ల్యూఎంసీ కార్యాలయంలో...

అక్షరదర్బార్, వరంగల్: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం జరిగిన బతుకమ్మ సంబరాల్లో మహిళా ఉద్యోగులతో కలిసి మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు